నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT
ములుగు
జయశంకర్ భూపాలపల్లి
మంగళవారం 20 జూన్ 2023
TUESDAY, JUNE 20, 2023
MULUGU
JAYASHANKAR BHUPALPALLY
పేజీలు : 12
PAGES



ములుగు జిల్లా జాకారంలో మొక్క నాటుతున్న కలెక్టర్ కృష్ణఆదిత్య, పక్కన మాజీ ఎంపీ సీతారాంనాయక్, ఎస్పీ గౌష్‌ఆలం, డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్

## మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

70 లక్షల ఎకరాల్లో ములుగు అటవీ ప్రాంతం

ములుగు కలెక్టర్ కృష్ణఆదిత్య

మొక్కలను పిల్లల్లా చూసుకోవాలి..

మాజీ ఎంపీ సీతారాంనాయక్

హరితహారంతో భావితరాలకు మేలు .. ములుగు ఎస్పీ గౌష్‌ఆలం

8లో

### ప్రజలు బాధ్యతగా మొక్కలు పెంచాలి

- స్వరాష్ట్రంలో అటవీ విస్తీర్ణం పెరిగింది
- సంక్షేమ పథకాలు గడపగడపకూ చేరుతున్నాయి
- సమీకృత కలెక్టరేట్ పనులు త్వరగా పూర్తి చేయాలి
- జయశంకర్ జిల్లాలో 3 వేల మందికి పైగా పోడుపట్టాలు
- రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్
- హరితయజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- అటవీ శాఖ ఆధ్వర్యంలో హరితోత్సవ వేడుకలు
- రూ.36.5 లక్షలతో నిర్మించిన ఆక్యుపంచర్ పార్కు ప్రారంభం

8



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎకో పార్కులో మొక్క నాటి నీళ్లు పోస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్, చిత్రంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, కలెక్టర్ భవేశ్ మిశ్రా, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి

# ఆకుపచ్చని తెలంగాణ కేసీఆర్ ఘనతే..

రాష్ట్రాన్ని ఆకుపచ్చని తెలంగాణగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆచార్య జయశంకర్ అర్బన్ ఎకో పార్కులో హరితోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి మంత్రి సత్యవతి మొక్కలు నాటి, ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అంతకుముందు రూ.36.5 లక్షలతో ఏర్పాటు చేసిన ఆక్యుపంచర్ పార్కును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ 'పచ్చని చెట్లు- ప్రగతికి మెట్లు' అనేది గతంలో నినాదంగానే ఉండేదని, కానీ, సీఎం కేసీఆర్ ఆచరణలోకి తీసుకొచ్చారని తెలిపారు. స్వరాష్ట్రంలో అటవీ విస్తీర్ణం అధికంగా పెరిగిందన్నారు. ఇతర రాష్ట్రాల్లో స్మగ్లింగ్ చేసి తీసుకొస్తున్న కలపను ఇక్కడి అటవీ అధికారులు సాంకేతికతతో పట్టుకుంటున్నారని కొనియాడారు. త్వరలో జిల్లాలో 3వేల పైచిలుకు పోడుదారులకు 8వేల ఎకరాలకు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ బృహత్తర హరితహార యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎకో టూరిజానికి జిల్లా అనువైనదని, ఈ దిశగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

*-జయశంకర్ భూపాలపల్లి, జూన్ 19 (నమస్తే తెలంగాణ)*

### ములుగు జడ్పీ చైర్‌పర్సన్‌గా నాగజ్యోతి

- పీఆర్ చట్టం ప్రకారం నియమిస్తున్నట్లు జడ్పీ సీఈవో వెల్లడి

- వివరాలు 8లో



## సర్కారు సంకల్పం.. విద్యా వికాసం

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

నాడు పాత భవనాలు, అరకొర వసతులతో కొట్టుమిట్టాడిన సర్కారు బడులు, స్వరాష్ట్రంలో సంపూర్ణ అభివృద్ధిని సాధించాయి. విద్యా వ్యవస్థలో సీఎం కేసీఆర్ విప్లవాత్మక మార్పులు తేవడంతో నేడు ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్‌ను తలదన్నేలా మారాయి. నాడు పాఠశాలల పునఃప్రారంభ సమయంలో విద్యార్థులకు సమస్యలే స్వాగతం పలికేవి. నేడు అత్యాధునిక సౌకర్యాలు, ఆహ్లాదకర వాతావరణం కలగలిపిన పండుగ వాతావరణంలో విద్యార్థిలోకం 'బడిబాట' పడుతున్నది. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్కూళ్లన్నీ ముస్తాబయ్యాయి.

*- హనుమకొండ సిటీ/ నెల్లికుదురు, జూన్ 19*



- కార్పొరేట్‌ను తలదన్నేలా ప్రభుత్వ స్కూళ్లు
- 'మన ఊరు-మనబడి'తో మహర్దశ
- గుణాత్మక విద్యవైపు అడుగులు
- ఆహ్లాదం పంచుతున్న సరస్వతీ నిలయాలు
- నేడు విద్యా దినోత్సవం
- విద్యార్థులకు రాగిజావ పంపిణీకి ఏర్పాట్లు

IV

### ములుగు జిల్లాలో వరుస దొంగతనాలు



మల్లంపల్లి వైన్స్‌లో వేలి ముద్రలను సేకరిస్తున్న పోలీసులు

- అంతర్ రాష్ట్ర దొంగ లేనని అనుమానం
- రెండు రోజుల వ్యవధిలో మూడు చోరీలు
- మల్లంపల్లి, జంగాలపల్లి వైన్స్‌ల్లో దొంగతనం
- పోలీసుల నిఘా కొరవడడం వల్లేనంటున్న ప్రజలు

2